జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యూడబ్ల్యూ.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 28-1-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 222 పేజీలు: 4 వెల: రూ.7

## లింగ నిర్ధారణ పరీక్షలు..
# నేరం



**-కలెక్టర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్**

శ్రీకాకుళం, జనవరి 27(వార్త):
లింగ నిర్ధారణ పరీక్షలు చేయడం, ఫలితాలు వెల్లడించడం నేరమని జిల్లా స్వప్నిల్ దినకర్ అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో గర్భస్థ శిశు లింగ నిర్ధారణ సలహా మండలి సమావేశం కలెక్టర్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆడపిల్లల తక్కువ జననాలు సరుబుజ్జిలి, బూర్జ, ఆమదాలవలస, హిరమండలం, సంతబొమ్మాళి మండలాల్లో నమోదవుతున్నాయని, వెంటనే ఆయాచోట్ల ప్రత్యేక అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. గడిచిన మూడు నెలల కాల పరిధిలో రిజిస్ట్రేషన్, అబార్షన్, డెలివరీలు పరిశీలించి కారణాలు తెలుసుకోవాలని, ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్ ఫారంఎఫ్ తప్పకుండా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల, బాలికలు ఇద్దరూ సమానమేనని, ఆడపిల్లలు పుట్టడం ఒక వరమని ప్రతి ఒక్కరూ గ్రహించాలన్నారు.

జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి టీవీ బాలకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో 114 స్కానింగ్ కేంద్రాలు ఉన్నాయని, కొత్తగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఏర్పాటు చేసిన పది స్కానింగ్ కేంద్రాలు మినహా మిగిలిన అన్నిచోట్ల సీసీ కెమెరాలు ఉన్నాయని, ఆయా చోట్ల ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామన్నారు. రిటైర్డ్ జడ్జి పప్పల జగన్నాథరావు మాట్లాడుతూ ప్రతి గర్భిణికి ప్రసవానికి ముందు అనంతరం ప్రభుత్వం అందజేసే ప్రోత్సాహకాలను గురించి పూర్తి స్థాయి అవగాహన కల్పించాలని సూచించారు. అవగాహన లేమి కూడా స్త్రీ పురుష జనాభా నిష్పత్తిలో పెద్ద ఎత్తున తేడాలు రావడానికి కారణమని చెప్పారు. ఎచ్చెర్ల మండలంలో ప్రభుత్వ లేదా ప్రైవేట్ స్కానింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని కోరారు. సమావేశంలో అదనపు డీఎంహెచ్‌వో టి.శ్రీకాంత్, ఐసీడీఎస్ పీడీ బి.శాంతిశ్రీ, కమిటీ సభ్యులు వైద్యులు రాజేష్ కుమార్ ప్రధాన్, పి.స్వర్ణలత, విద్యాసాగర్, వివిధ ఎన్జీవో సంఘాల తరపున ఆర్.శ్రీనివాసరావు, మంత్రి వెంకటస్వామి, రమణమూర్తి, డీఐవో రామదాసు, డీపీఎంవో బి.రవీంద్ర, డెమో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## వాడవాడలా..
# సూర్య నమస్కారాలు

**కొత్తూరు, జనవరి 27 (వార్త):**
రథసప్తమిని రాష్ట్ర పండుగగా చేపట్టాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేయడంతో సోమవారం కొత్తూరు మండలంలోని పాత పొన్నూటురు గ్రామ పంచాయతీలోని ప్రాథమిక పాఠశాల, కొత్తూరు జూనియర్ కళాశాలలో సూర్య నమస్కారాల విశిష్టతను తెలియజేస్తూ వివిధ ఆసనాలు వేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహదేవ్ జిమ్ ట్రైనర్ కడగల రవికుమార్ ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులతో సూర్య నమస్కారాలు చేయించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బందారు రవికుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడమే ..
# ఇంటాక్ కర్తవ్యం

**- ఆ విభాగం చేస్తున్న కృషి ప్రశంసనీయం - జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడు**



**శ్రీకాకుళం, జనవరి 27(వార్త):**
భారత జాతీయ కళలు, సంస్కృతి వారసత్వ సంస్థ ఇంటాక్ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా శ్రీకాకుళం విభాగం అదనపు కన్వీనర్ వావిలపల్లి జగన్నాథనాయుడు, సభ్యులు న్యాయ స్థానం ప్రాంగణంలో 1910లో నిర్మించిన ప్రాచీన న్యాయ సంస్థ భవనాలను సందర్శించారు. ఈ సుందర భవనాన్ని పరిరక్షించే బాధ్యత ప్రభుత్వం స్వీకరిస్తే మంచిదని వారు అభిప్రాయ పడ్డారు. ఈ సందర్భంగా వారు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఆర్.సన్యాసినాయుడుకు ఇంటాక్ ప్రచురించిన శ్రీకాకుళం జిల్లా సాంస్కృతిక సమాహారమైన పుస్తకాన్ని కానుకగా అందజేశారు. ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటాక్ శ్రీకాకుళం విభాగం ప్రాచీన సంస్కృతి కళలు, వారసత్వ సంపదల పరిరక్షణ కోసం చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. ఇంటాక్ బృందానికి అభినందనలు తెలిపారు. ఈ బృందంలో ఇంటాక్ సీనియర్ సభ్యులు కొమ్ము రమణమూర్తి, పొన్నాడ రవికుమార్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ వాన కృష్ణచంద్, ఇతర న్యాయ వాదులు ఉన్నారు.

# అర్జీలు పరిష్కరించండి

**- కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

**- 112 వినతుల స్వీకరణ**



**శ్రీకాకుళం, జనవరి 27(వార్త):** అర్జీలు పెండింగ్ లేకుండా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్‌ఖాన్‌తో కలసి ఆయన సోమవారం అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిష్కరించిన అర్జీలకు ఖచ్చితమైన సమాచారం ఉండాలన్నారు. వివిధ శాఖలకు సంబంధించి అర్జీలను స్వీకరించారు. అర్జీలు స్వీకరించిన వారిలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వరరావు, ఉప కలెక్టర్లు పద్మావతి, ఆర్డీవో కె.సాయి ప్రత్యూష, డీఆర్‌డీఏ పీడీ కిరణ్ కుమార్, జడ్పీ సీఈవో ఎల్ఎన్‌వీ శ్రీధర్‌రాజా ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు.

జాతీయ
వార్త
తెలుగు దిన పత్రిక

శ్రీకాకుళం

## రాజపురంలో ఉచిత వైద్య శిబిరం

**మెళియాపుట్టి, జనవరి 27 (వార్త):** రాజపురం గ్రామంలో చాపర పీహెచ్‌సీ వైద్యాధికారిణి పావని పర్యవేక్షణలో సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో రాజపురం తో పాటు పరిసర ప్రాంత గ్రామాలలో ప్రజలకు సైతం వైద్య సేవలందించారు. శిబిరంలో వైద్యాధికారిణితో పాటు రాష్ట్ర గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ భాస్కర్‌గౌడ్, మాజీ సర్పంచ్ అజయ్‌కుమార్ నాయకో, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.






## నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి

**మందస, జనవరి 27(వార్త):** వయోజన నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చి దిద్దేందుకు ప్రవేశపెట్టిన ఉల్లాస్ పథకాన్ని క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలు చేయాలని ఎంపీడీవో సూర్యనారాయణ సూచించారు. మందస మండల స్థాయి ఉల్లాస్ రెండవ విడత వలంటీర్లు శిక్షణ తరగతులను మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక అక్షరాస్యత, ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ అక్షరాస్యత, ఆరోగ్య సంరక్షణ అవగాహన, కుటుంబ సంక్షేమంతో పాటు తదితర జీవన నైపుణ్యాలతో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటమె ఉల్లాస్ పథకం లక్ష్యాలన్నారు. ఉల్లాస్ యాప్‌లో నమోదు చేసిన గ్రామాల్లోని నిరక్షరాస్యులకు తరగతులను ప్రారంభించాలన్నారు. తరగతుల నిర్వహణకు పాఠశాలల్లో, ప్రభుత్వ, కమ్యూనిటీ కార్యాలయాల్లో, అంగన్‌వాడీ కేంద్రాల్లో అనుకూలమైన ప్రాంతాలలోని గదులను గుర్తించాలన్నారు. నిరక్షరాస్యులకు రోజూ 2 గంటలపాటు మొత్తం 200 గంటల బోధించాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, సామాజిక కార్యకర్తలు భాగస్వామ్యం కావాలని కోరారు. కార్యక్రమంలో ఏవో బి.రుషేశ్వరరావు, ఈవోపీఆర్‌డీ జయ ప్రకాశ్, ఏపీఎం పైడి కూర్మారావు, వి.జీవన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నౌపడ వైద్యాధికారిణికి ఉత్తమ అవార్డు



**సంతబొమ్మాళి, జనవరి 27(వార్త):** నౌపడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ పరిమళ గణతంత్ర వేడుకలలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమెను సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఈఓ ఎంవీ గోవిందరావు, పీహెచ్‌ఎం రాజేశ్వరి, హెచ్‌వీ సూర్య కళ, హెచ్‌ఎస్ మోహనరావు, ల్యాబ్ టెక్నీషియన్ విజయ్ కుమార్, ఎమ్ఎల్‌హెచ్ పి వాగ్దేవి, శైలు, సాయిదేవి, దేవి, హెల్త్ అసిస్టెంట్ వెంకటరావు, ఏఎన్ఎంలు, సిబ్బంది, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## డైనింగ్ హాల్ నిర్మాణానికి వితరణ




**ఇచ్ఛాపురం, జనవరి 27(వార్త):** కొలిగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నభోజనం పథకం నిమిత్తం డైనింగ్ హాల్ నిర్మాణానికి ఆర్థికసాయం చేశారు. పాఠశాల స్కూల్ అసిస్టెంట్ డి. సోమేశ్వరరావు తన తల్లి నారాయణమ్మ జ్ఞాపకార్థం రూ.5వేలను హెచ్‌ఎం నరేంద్రనాథ్ పట్నాయక్‌కి అందజేశారు.

## జిల్లుండ, చీపిల్లో పశు వైద్య శిబిరాలు

**మందస, జనవరి 27(వార్త):** జిల్లుండ, చీపి సచివాలయాల పరిధిలో సోమవారం పశు వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ శిబిరాలు మందస, హరిపురం పశు వైద్యాధికారులు డాక్టర్ దువ్వాడ శ్రీకాంత్, డాక్టర్ కిల్లి ఉమాభారతి జరిగాయి. రెండు సచివాలయం పరిధిలో ఉన్న గ్రామాలలో వ్యాధినిరోధక టీకాలు వేయడం, దూడలకు అంతర పరాన్న జీవులు మందులు తాగించడం తో పాటు శిబిరానికి తీసుకువచ్చిన పశువులకు చికిత్స చేసి మందులు అందజేశారు. పాడి రైతులకు పశు పోషణలో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు. కార్యక్రమంలో పల్లి చంద్రయ్య, కుప్పాయి కూర్మారావు, గార వెంకటరావు, గార కూర్మారావు, సిబ్బంది ధర్మేంద్ర, ధనుంజయరావు, బాలకృష్ణ, శ్రీను, సంతోషి, హరికృష్ణ, కళ్యాణ్, నేతాజీ, లక్ష్మి, పార్వతి, రాజ్యలక్ష్మి, ఉమా, మురళి, ఇంతియాజ్, పురుషోత్తం, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.




# చంద్రబాబు, లోకేష్ కృషితో రాష్ట్రానికి పెట్టుబడులు

**- పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష**

**పలాస, జనవరి 27(వార్త):** ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, లోకేష్ కృషితో ఆంధ్రప్రదేశ్ వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సోమవారం తెలిపారు. చంద్రబాబు యావత్ దేశం తరపున దావోస్‌లో నాయకత్వం వహించారన్నారు. ప్రపంచంలోనే అత్యంత తలసరి ఆదాయం గల దేశాల్లో మన దేశాన్ని అగ్రగామిగా నిలపాలని పిలుపునివ్వడంతో పాటు తెలుగువాడి ప్రతిభను మరోసారి పరిచయం చేసేందుకు కంకణం కట్టుకున్నారు. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనే లక్ష్యంగా రాష్ట్రంలో పారిశ్రామిక విప్లవం తీసుకురావడానికి దావోస్ నడి వీధుల్లో సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ శ్రమ సత్ఫలితాలనిస్తున్నాయిని, వెళ్లిన ప్రతి చోటా రెడ్ కార్పెట్ వేసి చంద్రబాబు, లోకేష్‌కి పారిశ్రామికవేత్తలు స్వాగతం పలికారన్నారు. రాష్ట్రంలో ఉన్న అపార వనరులు, మౌలిక సదుపాయాలు, అత్యుత్తమ పాలసీల గురించి పారిశ్రామికవేత్తలకు వివరించి పెట్టుబడులు పెట్టేందుకు ఆంధ్రప్రదేశ్ అనువైన రాష్ట్రమని ఆహ్వానించారని తెలిపారు. మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్, టాటా చైర్మన్ చంద్రశేఖరన్ వంటి ప్రపంచ దిగ్గజాలు సీఎం చంద్రబాబు గారి విజన్‌పై నమ్మకంతో, రాష్ట్రంలో పెట్టుబడి పెడతానని హామీ ఇవ్వడం చంద్రబాబు విజన్ 2047 విజయాన్ని సూచిస్తోంది. గతంలో చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన కంపెనీలు, సాఫ్ట్‌వేర్ కంపెనీలను, లక్షల కోట్ల పెట్టుబడులను జగన్ రెడ్డి తరిమేశాడని మండిపడ్డారు. జే ట్యాక్స్ పారిశ్రామికవేత్తలను బెంబేలెత్తించి పారిశ్రామికాభివృద్ధిని గాలికి వదిలేశారని ఆరోపించారు. 'బ్రాండ్ ఏపీ'గా ఉన్న మన రాష్ట్రాన్ని 'బిల్డప్ ఏపీ'గా జగన్ రెడ్డి మారిస్తే తిరిగి సన్ రైజ్ ఏపీగా నేడు చంద్రబాబు మార్చటానికి కంకణం కట్టుకున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్రానికి రూ.5 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులుతో సుమారు 50 కంపెనీలు రాష్ట్రానికి వచ్చాయి. ఇప్పటికే అనేక కంపెనీలు తమ కార్యకలాపాలు మొదలుపెట్టాయి, యువతకు 40 వేల మందికి ఉద్యోగావకాశాలు లభించాయన్నారు. జగన్ రెడ్డి విధ్వంసక పాలనపై యుద్ధం ప్రకటించిన యువనాయకులు నారా లోకేష్ రెండు సంవత్సరాల క్రితం ప్రజలు, రాష్ట్ర పరిస్థితి తెలుసుకోవడానికి యువగళం పేరుతో 97 నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టి వాస్తవికతను



తెలుసుకొని తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే మంత్రిగా అభివృద్ధికి అడుగులు వేశారన్నారు. ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్‌కంపెనీతో మాట్లాడి రాష్ట్రానికి 1.46 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకువచ్చిన ఘనత లోకేష్‌దని తెలిపారు. జనవరి 8న విశాఖలోరూ.2 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారన్నారు. టీసీఎస్, బీపీసీఎల్, రిలైన్స్, గ్రీన్కో, ఆర్సెలార్ మిట్టల్, నిప్పాన్ స్టీల్, పీపుల్ టెక్ వంటి ఎన్నో పరిశ్రమలు ఇప్పటికే మన రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టబోతున్నాయని తెలిపారు. విద్యాశాఖలో ఉన్నతమైన సంస్కరణలు తీసుకురావడానికి లోకేష్ కృషి చేశారని తెలిపారు.

# రహదారి నిబంధనలు పాటించాలి

**పలాస, జనవరి 27(వార్త):** వాహనాలు నడిపే టప్పుడు రహదారి నిబంధనలు పాటించాలిని పలాస మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ ఐ.శ్రీనివాసరావు అన్నారు.





జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా సోమవారం పలాసలో రవాణా శాఖాధికారి తోపాటు కాశీబుగ్గ పోలీసుల ఆధ్వర్యంలో పలు వాహ నాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా వాహనదారులకు హెల్మెట్, సీట్‌బెల్ట్ వాడకంతో కలిగే ప్రయోజనాలు వివరిం చారు. మొబైల్ ఫోన్ డ్రైవింగ్‌తో కలిగే అనర్థాలు తెలిపారు. రహదారిపై బండి నడిపినప్పుడు ఎదుటి వాళు ఎలా డ్రైవింగ్ చేస్తున్నారో గమనించి పరిస్థితు లకు అనుగుణంగా బండి నడపాలని కోరారు. ఇంటిం టికి వెళ్లి హెల్మెట్ ధరించడంతో ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో కాశీబుగ్గ ఏఎస్ఐ చంద్రయ్య, టీవీఎస్ షోరూం యజమాని హరి, వైకుంఠరావు, కళ్యాణ్, ఆర్టీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అడంగల్‌లో పేరేలా మార్చారు..!

**-తహసీల్దార్‌పై బాధిత మహిళ ఆగ్రహం**

**-లంచాలు తీసుకొని తన భూమిని ఇతరుల పేరున నమోదు చేశారని ఆరోపణ**

**-న్యాయం చేస్తానని హామీ ఇచ్చిన ధర్మరాజు**



**వంగర, జనవరి 27(వార్త):** తన భూమిని, ఎంత సొమ్ము తీసుకొని, ఆ భూమితో ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి కట్టబెట్టారని శ్రీహరిపురం గ్రామానికి చెందిన భూ యజమాని శెట్టి జ్యోతి, ఆమె కుమార్తె పార్వతి తదితరులు తహసీల్దార్‌పై పెద్ద ఎత్తున ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ భూమితో ఎటువంటి సంబంధం లేని వ్యక్తికి కట్టబెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆయనపై మండిపడ్డారు. శ్రీహరిపురం గ్రామంలోని సర్వే నంబరు 40-3లోని 36 సెంట్లు బుగత చెరువు పక్కన తమ గ్రామానికి చెందిన ఉత్తరావెల్లి నాగ భూషణనాయుడుకి ఏవిధంగా కట్టబెట్టడంలో ఆంతర్యమేమిటని, అమ్యామ్యాల కోసమేనా అని నిలదీశారు. తాను ముందు ఈ భూమి రిజిస్ట్రేషన్ కోసం గత తహసీల్దార్‌కు దరఖాస్తు చేసుకోగా, భూసర్వే అవుతుందని, కొద్ది రోజుల తర్వాత 1బీ చేసుకోవచ్చని తెలిపారని, దీంతో ఇంతవరకూ కార్యాలయానికి రాలేదని, ఆ వ్యక్తికి ఈ సర్వే నెంబరులో భూమి లేక పోయినప్పటికీ ఎలా అడంగల్ చేశారని నిలదీశారు. ఉత్తరావెల్లి నాగభూషణనాయుడుకు సర్వే నంబరు 41-1లో 33 సెంట్లు భూమి ఉందని, సర్వే నంబరు 40-3 లో సెంట్‌భూమి లేకున్నాఏ విధంగా చేశారో, బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఆ భూమిని వెంటనే తన పేరున నమోదు చేయాలని కోరారు. దీనిపై తహసీల్దార్ డి.ధర్మరాజును 'జాతీయ వార్త ప్రతినిధి' వివరణ కోరగా దీనిపై డిప్యూటీ తహసీల్దార్‌తో దర్యాప్తు చేసి, ఆమెకు న్యాయం చేస్తామని తెలిపారు.

# నేటి నుంచి దివ్యాంగుల ఉపకరణాల శిబిరాలు

**శ్రీకాకుళం, జనవరి 27(వార్త):** ఈ నెల 28 నుంచి 30 వరకు దివ్యాంగుల సహాయ ఉపకరణాలు డివిజన్ స్థాయి గుర్తింపు శిబిరాలు ఏర్పాటు చేసినట్లు జిల్లా విభిన్న ప్రతిభావంతుల శాఖ సహాయ సంచాలకులు కవిత సోమవారం తెలిపారు. ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా సి.యస్.ఆర్ ఫండ్స్ సహకారంతో ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28న శ్రీకాకుళం జిల్లా పరిషత్, 29న టెక్కలి తహసీల్దార్ కార్యాలయం, 30న పలాస ఎంపీడీవో కార్యాలయంలో ఈ శిబిరాలు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉంటాయని తెలిపారు.

**ఉపకరణాల వివరాలు..**

శారీరక (చలన) వైకల్యము గల వారికి బ్యాటరీ ఆపరేటెడ్ ట్రై సైకిల్ 80 శాతం అంత కంటే ఎక్కువ వికలాంగత్వం కలిగి, చేతులు దృఢంగా ఉండవలెను. మూడు చక్రముల సైకిల్: చేతులు దృఢంగా ఉండి నేలపై ప్రాకేవారు / కాళ్లు బలహీనముగా ఉండి నడవ లేని వారికి / మోకాలుపై చేయి సహాయంతో నడిచే వారికి / కృత్రిమ అవయవములు / క్యాలిపర్స్ వేసుకొని నడిచేవారు. రెండు చక్రాల తోపుడు కుర్చీ (వీల్ చైర్) రెండు కాళ్లు, రెండు చేతులు పూర్తిగా పని చేయని వారు. రెండు కాళ్ళు, ఒక చేయి పూర్తిగా పని చేయని వారు. కాళ్లు పూర్తిగా పని చేయకుండా, చేతులు బాగా ఉండి కూడా చేతుల సహాయముతో నేలపై జరగలేని వారికి. చంక కర్రలు, క్యాలిపర్స్ బలహీనమైన కాళ్ళు ఉండి బెల్టు సహాయముతో నడవగలిగే వారికి. కృత్రిమ అవయవాలు కాళ్లు తెగిపోయిన వారికి. అంధులు (దృష్టిలోపం ఉన్న వారికి)స్మార్ట్ కేన్ / చేతి కర్ర: చూపులేని వారికి, బ్రెయిలీ కిట్, స్మార్ట్ ఫోన్ ఇస్తామన్నారు. బధిరులు (మూగ / చెవుడు) వారికి: శ్రవణ యంత్రం బధిరులకు(చెవులు వినబడని వారికి) సహాయ ఉపకరణాల గుర్తింపునకు హాజరయ్యే వారు ఈ దిగువ పేర్కొన్న ధ్రువపత్రాలతో (ఒక జత జిరాక్స్ కాపీలు, ఒరిజనల్స్ తీసుకొని) హాజరు కావాలని కోరారు. 1. మెడికల్ బోర్డు ద్వారా జారీ చేసిన సదరం వైద్య ధ్రువీకరణ పత్రము (40% అంతకన్నా ఎక్కువ). 2.రేషన్ కార్డు లేదా ఓటర్ కార్డు, 3. ఆధార్ కార్డు, 4. 2 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు (అంగ వైకల్యం కనిపించేవిధంగా ఉన్నవి) 5.యు.డి.ఐ.డికార్డు తప్పని సరిగా తీసుకురావలెను లేదా గ్రామ సచివాలయంలో / మీ సేవా కేంద్రాలలో గాని యు.డి.ఐ.డి కార్డుకు రిజిస్ట్రేషన్ చేసుకొని రశీదును తీసుకొని రావలెను.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



శ్రీకాకుళం

## 31న ఎంపీడీవో సూర్యనారాయణ ఉద్యోగ విరమణ

**మందస, జనవరి 27(వార్త):** మందస మండల అభివృద్ధి అధికారి పైల సూర్యనారాయణరెడ్డి ఈనెల 31న ఉద్యోగ విరమణ చేయనున్నారు. మంచి అధికారిగా గుర్తింపు తెచ్చుకున్న ఆయన ఇటీవలే ఉత్తమ ఎంపీడీవోగా అవార్డు కూడా అందుకున్నారు. ఏ మండలంలోని పని చేసినా.. వృత్తినే దైవంగా పని చేసేవారు. దీంతో అందరి మన్ననలు పొందారు. ఆయనకు ఆత్మీయ సత్కార వేడుకను ఈ నెల 31న మందసలోని ఎస్.ఆర్.కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నారు. ఉదయం 10గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, ఎంపీడీఏ సూర్య నారాయణ, రజనికుమారి దంపతులకు సన్మానం, ఆత్మీయ సత్కారం ఉంటుందని, అభిమానులు తప్పక హాజరు కావాలని నిర్వాహకులు కోరారు.



# పదవి పోయినా.. అధికార దర్పమా..?


**-రద్దయిన బోర్డుకు సభ్యుడినంటూ కథలు**

**-ఇప్పటికీ లెటర్ హెడ్స్ వినియోగం**

**-వర్సిటీ అధికారులే చర్యలు తీసుకుంటారు**

**-రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన ధ్వజం**

**మందస, జనవరి 27(వార్త):** వైసీపీ నాయకులకు అధికారం యావ ఇంకా తీరినట్టు లేదని, ఓటమి పాలైనా ఇంకా తాను అధికారంలోనే ఉన్నట్టు భ్రమించే ఇక్కడి నాయకుడి తోకలు కూడా రద్దయిన బోర్డులకు ఇంకా సభ్యులమని చెప్పుకుంటూ తిరగడం సిగ్గుచేటని మందస మండల టీడీపీ అధ్యక్షుడు, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన ఎద్దేవా చేశారు. మందస మండలానికి చెందిన ఓ యువకుడికి వైసీపీ ప్రభుత్వ హయాంలో హార్టికల్చర్ యూనివర్సిటీలో సభ్యుడిగా అవకాశం కల్పించారని, ఆ బోర్డును రద్దు చేసినట్టు ఆ యూనివర్సిటీ ప్రకటించినప్పటికీ అదే పేరిట లెటర్ హెడ్స్ వినియోగిస్తూ అక్కడి అధికారులతో చీవాట్లు తినలేదా అని ప్రశ్నించారు. రాజీనామా పంపించాలని అడిగినప్పటికీ తానింకా సభ్యుడినేనని భ్రమల్లో బతికేస్తూ ఇక్కడి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ అధికారులే ఆ వ్యక్తిపై చర్యలు తీసుకుంటారని తెలిపారు. ఈ మేరకు యూనివర్సిటీ పేరిట ఉన్న లెటర్‌ను విడుదల చేశారు.



Dr. B. SRINIVASULU
M.Sc. (Agri.); Ph.D.
REGISTRAR

Dr. Y.S.R. HORTICULTURAL UNIVERSITY
Administrative Office
Venkataramannagudem-534 101
West Godavari Dist., Andhra Pradesh
Phone (O) : 08818-284313, Fax : 284313
Mobile: +91-73826 33678
E-mail : registrar@drysrhu.edu.in
Website : https://drysrhu.ap.gov.in

To
Sri B.Lakshmi Narayana
Progressive Agriculturist
H.No.5-24, Bethalapuram Village,
Ganguwada post, Mandasa Mandal
Andhra Pradesh – 532 243, Mobile No: 8985994559

Lr.No.3918/Special Cell/2024, dated:25-01-2025.

Sir,

Sub: Dr.YSRHU – Spl.Cell – Nominated posts dissolved as per the directions of the Government of Andhra Pradesh – Submission of Resignation – Requested – Regarding.

Ref: 1) Lr.No.AGC01-HORT/100/2024-HS, dated: 12.06.2024 of the Chief Commissioner RBKs & Special Chief Secretary to Government, Government of Andhra Pradesh, A.P. Secretariat, Velagapudi.

2) Lr.No.3918/Spl.Cell/2024, dated:21-06-2024 of the Registrar, Dr.YSRHU, Venkataramannagudem.

****

It is to inform that, through the reference 1st cited, the Government of Andhra Pradesh has issued certain directions to obtain resignation of the appointments made to nominated posts for further action.

Accordingly, this University has requested all the Members of Board of Management of Dr.YSR Horticultural University to submit their resignations in order to submit the same to the Government since, the Board of Management of Dr.YSR Horticultural University has been dissolved and now the Ex-Officio Board is in force, as such a letter has also been addressed to you to tender your resignation for taking further action.

However, a paper notification has been issued on 22.01.2025 by you in the capacity of Member of Board of Management of Dr.YSR Horticultural University which is against the rules.

Therefore, it is to inform that, you are not in the capacity of Board of Management of Dr.YSRHU and it is suggested not to correspond any letters in the Letter Heads issued by this University and also requested to submit the resignation along with unused Letter Heads and Identity Card issued by this University immediately without any further delay.



## విద్యుత్ శాఖ ఏఈ యోగికి ఉత్తమ అవార్డు

**మందస, జనవరి 27(వార్త):** మందస మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యుటివ్ ఇంజనీర్ ఎల్.యోగికి ఉత్తమ అవార్డు వరించింది. ఆయన ఈస్టన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ లిమిటెడ్ (విశాఖపట్నం) చైర్మన్, మేనేజింగ్ డైరక్టర్ పృధ్వీతేజ్ నుంచి ప్రశంసాపత్రం, మెడల్‌ను అందుకున్నారు. ఈ సందర్భంగా యోగి మాట్లాడుతూ తన సేవను అధికారులు గుర్తించినందుకు ఆనందంగా ఉందన్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందన్నారు. యోగిని మందస, హరిపురం విద్యుత్ సబ్‌స్టేషన్ సిబ్బంది అభినందించారు.

# పూడుకుపోయిన హడ్డుబంగి కాలువ



**-దుర్వాసనతో ఇబ్బంది పడుతున్న స్థానికులు**

**కొత్తూరు, జనవరి 27(వార్త):** కొత్తూరు, కర్లేమ్మ పంచాయతీలకు ఆనుకుని ఉన్న హడ్డుబంగి గెడ్డ చెత్తతో నిండిపోయింది. రైతుల పొలాలకు వెళ్లే ప్రధాన కాలువలో పూడికలు తొలగించకపోవడంతో పక్కనున్న నివాసాల్లో చెత్తా చెదారాలు వారి ఇంటి గుమ్మాలలోకి, రోడ్లపైకి మురుగునీరు చేరి తీవ్ర దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో గెడ్డకు ఆనుకొని నివాసాలలో ఉంటున్న ప్రజలు విషజ్వరాలు, పలు రోగాల బారిన పడుతున్నారు. కొత్తూరు ప్రధాన రహదారికి పక్కనున్న హడ్డుబంగి గెడ్డకి ఆనుకుని ఉన్న పలు హొటల్లు , కిరాణా దుకాణాలు, చికెన్ షాపులు, చేపల మార్కెట్లు ఆనుకుని ఉండడంతో ఈ గడ్డలోకి వ్యర్థాలను వేస్తున్నారు. దీంతో ఆ గెడ్డ చెత్తతో కూరుకుపోవడంతో ఆ రహదారి వెంబడి వెళ్తున్న వారు, ఆ పక్కన నివాసం ఉంటున్న వారు ఈ మురుగు వాసనతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు.

దీనిపై ఎన్నిసార్లు పత్రికల్లో కథనాలు వచ్చినా, ఫిర్యాదులు చేసినా సంబంధిత నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు ఏమా త్రం స్పందించడం లేదు. ఈ గడ్డ సుమారుగా 1500 ఎకరాలకు సాగునీరు అందిస్తుంది. స్థానిక ప్రజల ఆరోగ్యం కోసమైన మండల నాయకులు, అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.



## టిడ్కో లబ్ధిదారులు ఆందోళన చెందొద్దు

**పలాస, జనవరి 27(వార్త):**టిడ్కో లబ్ధిదారులు ఆందోళన చెందవద్దని పలాస మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు అన్నారు. పలాస కాశీబుగ్గ పురపాలక సంఘం కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీర్స్ )కార్యక్రమంలో ఆస్తి పన్ను మార్పు, టిడ్కో ఇళ్లు, డెత్ సర్టిఫికెట్లు, వితంతు పెన్షన్లు వంటి పలు సమస్యలపై 12 దరఖాస్తులు వచ్చాయి. డెత్ సర్టిఫికెట్లకు 6, టిడ్కో ఇళ్లకు 3, పెన్షన్లకు 2, ఆస్తి పన్ను పేరు మార్పుకు 1 దరఖాస్తు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడ్కో ఇళ్ల విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉందని, మార్గదర్శకాలు వచ్చిన వెంటనే దరఖాస్తులు పరిష్కరిస్తామని చెప్పారు.

## మందసలో గీత కార్మికులకు మద్య దుకాణం

**మందస, జనవరి 27(వార్త):** ప్రభుత్వ విధానంలో భాగంగా మందస మండలంలో శ్రీశయన కులానికి ఒక మద్యం దుకాణాన్ని కేటాయించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ సోంపేట పరిధిలో శ్రీశయన కులానికి కంచిలి, మందసకు కేటాయించారు. దరఖాస్తుదారులు తహసీల్దార్ తాజాగా జారీ చేయబడిన ధ్రువపత్రాలను దరఖాస్తుతో జతపరచాలని సీఐ కె.బేబి తెలిపారు.

# జీడి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు తక్షణమే పునరుద్ధరించాలి

**పలాస, జనవరి 27(వార్త):**జీడి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు పునరుద్ధరించాలని కాష్యూ లేబర్ అసోసియేషన్ నాయకులు శిష్టు గోపి, అంబటి ఆనందరావు, ఎన్.గణపతి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక లేబర్ అధికారి విజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ పథకం అమలులో లేని కారణంగా కార్మికులు చాలా సంక్షేమ పథకాలు అందుకోలేకపోతున్నార న్నా రు. డెలివరీ, ఆపరేషన్, హాస్పటలైజేషన్, డెత్ వంటి సమయాలలో ఆర్థికభరోసా ఉండేది అని తెలిపారు. ఈఎస్ఐ అమలులోకి తెస్తే మరిన్ని సౌకర్యాలు జీడి కార్మికులు పొందే అవకాశం ఉందన్నారు. వీటి



అమలు కోసం భవిష్యత్‌లో జీడి కార్మికులతో కలిసి ఆందోళన చేపడతామన్నారు. కార్యక్రమంలో ఆర్.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలకృష్ణాపురంలో జల్‌జీవన్ మిషన్ పనులు



**ఇచ్ఛాపురం, జనవరి 27(వార్త):** బాలకృష్ణాపురంలో జల్‌జీవన్ మిషన్ పనులను సర్పంచ్ బదకల కుమారి సోమవారం ప్రారంభించారు. తాగునీటి సరఫరా కోసం ఇంటింటికీ కొళాయి పనులు చేపట్టారు. కార్యక్రమంలో లోహిదాసు, ఏఎన్ఎం ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# తలగాం ఎస్సీలకు భూమిని అప్పగించాలి

**-సీపీఎం జిల్లా నాయకుల డిమాండ్, ధర్నా**

**వంగర, జనవరి 27 (వార్త):** ఎస్సీల భూమి మీద ఉన్న పెత్తందారులను తొలగించి, హక్కుదారులకు అప్పగించాలని సీపీఎం నేతలు డిమాండ్ చేశారు. తలగాం గ్రామ పంచాయతీ పరిధిలో సర్వే నంబరు 6లో ఉన్న 16.73 ఎకరాల భూమిని ఎస్సీలకు అప్పగించాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం జిల్లా కార్యదర్శి తమ్మినేని సూర్యనారాయణ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టారు. దళితులకు ఆ భూమిని వెంటనే అప్పగించాలని నినాదాలు చేశారు. 30 ఏళ్ల క్రితం సాగు చేస్తుండేవాళ్లమని, నాటి అధికారులు ఈ భూమిని పెత్తందారుల పట్టాలు ఎలా చేశారని నినాదాలు చేశారు. ఈ విషయం రెండేళ్ల క్రితం అధికారులు దృష్టికి తీసుకెళ్లి పట్టాలు రద్దు చేయించగా, ఆ భూమిని నీటిపారుదల శాఖాధికారులకు అప్పగించారన్నారు. కానీ పెత్తందారులే సాగు చేస్తున్నారని వారిని తొలగించాలని నినదించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ గతంలో సన్యాసి చెరువులో తలగాం ఎస్సీలు సాగు చేసిన భూమిలో పెత్తందారులకు పట్టాలు ఎలా ఇచ్చారని అధికారులపై మండిపడ్డారు. వెంటనే ఆ భూమిపై ఉన్న పెత్తందా రులను తొలగించి ఎస్సీలకు అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిచో తహసీల్దార్ కార్యాలయం ఎదుట దీక్ష చేపడతామని హెచ్చరించారు.




## న్యాయసలహాతో బెయిల్ పొందండి

**శ్రీకాకుళం, జనవరి 27(వార్త):** నిరు పేదల ఖైదీలు బెయిల్‌పై బయటకు రావడానికి లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్ ఎంతో ఉపయోగపడుతుందని న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి రెడ్డి సన్యాసినాయుడు అన్నారు. సోమవారం ఆయన లీగల్ సర్వీస్ అథారిటీ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. న్యాయ సహాయం పొందాలనుకునేవారు లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్‌ను వినియోగించుకోవాలని కోరారు. జిల్లాలో ఇంతవరకు వంద కేసులకు పైబడి బెయిల్ ఇప్పించామన్నారు. 50 వరకు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించామన్నారు. 200 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీఫ్ లీగల్ ఆఫీసర్ కొమరాపు ఆఫీస్‌నాయుడు తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ సిస్టమ్స్ ఏర్పాటయ్యాయని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ప్రతినిధులు పుట్టా అంజనీకుమార్, పైడి హర్షవర్ధన్, గేదెల ఇందిరాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546